# ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 202 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 2 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి




## కెనడా, ఫ్రాన్స్ ప్రతినిధులతో రేవంత్ చర్చలు

**హైదరాబాద్, నవంబర్ 1 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్, ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందాలు వేర్వేరుగా సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి వారిని ఆహ్వానించారు. కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందంతో జరిగిన సమావేశంలో ఐటీ, ఫార్మా, ఏరో స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో కెనడాతో భాగస్వామ్యంపై చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెనడా హైకమిషనర్‌కు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్‌లో పెట్టుబడులకు అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందంతో జరిగిన సమావేశంలో, భాగ్యనగరంలో అమలవుతున్న ఫ్రాన్స్ ప్రాజెక్టులపై చర్చించారు. నగరంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి వారిని కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

# కాశీబుగ్గలో పెను విషాదం

### కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట, 9 మంది మృతి

### అంచనాలకు మించి భక్తులు తరలిరావడమే ప్రమాదానికి కారణం

### క్షతగాత్రులను పరామర్శించి, ఘటనా స్థలాన్ని పరిశీలించిన మంత్రులు






**శ్రీకాకుళం నవంబర్ 1 (ప్రభాత ఉదయం)**

శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఘోరం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు మృతి చెందారు. కార్తీక మాసం ఏకాదశి శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. ఈ సమయంలో అకస్మాత్తుగా జనసందోహం పెరగడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తొక్కిసలాటలో పలువురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో ఆలయ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతుంది. పోలీసులు సంఘటన జరిగిన ఆలయానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉందా అనే దానిపై కూడా దర్యాప్తు కొనసాగుతుంది. ఈ తొక్కిసలాట ఘటనపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరా తీశారు. అయితే, తిరుమలలో దర్శనం కాలేదని సొంతంగా పండా కుటుంబం పదేళ్ల క్రితం 12 ఎకరాల భూమిలో ఈ కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. శనివారం కార్తీకమాసంలో వచ్చే ఏకాదశి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో రెయిలింగ్ ఊడిపోవడంతో కిందపడ్డారు. దీంతో పిల్లలతో సహా తొమ్మిది మంది చనిపోయారు. ఆలయం దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఘటనాస్థలిలో

..మిగతా 2లో



## కాశీబుగ్గ ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ, నవంబర్ 1 (ప్రభాత ఉదయం)**

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం తొక్కిసలాట జరిగి 10 మంది మృతిచెందడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన బాధాకరం. కుటుంబసభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. మృతులకు పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ నుంచి రూ. 2లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ. 50 వేల చొప్పున పరిహారం అందజేస్తామని పీఎంఓ కార్యాలయం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సైతం ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాగా, తొక్కిసలాటలో పలువురు గాయపడటం, వీరిలో కొందరి పరిస్థితి తీవ్రంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.





## ఓటర్లను రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారు

### ఈసీకి బీజేపీ నేతల ఫిర్యాదు

### పథకాలు రద్దవుతాయని బెదిరిస్తున్నారని ఫిర్యాదు

### ఈసీని కలిసిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్

### రేవంత్ రెడ్డిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్

**హైదరాబాద్, నవంబర్ 1 (ప్రభాత ఉదయం)**

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుంటే పథకాలు రద్దవుతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటర్లను బెదిరిస్తున్నారని బీజేపీ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం


..మిగతా 2లో

### ఫోన్ ట్యాపింగ్ విషయంలో కవిత

## సంచలన ఆరోపణలు

### తన భర్త ఫోన్ ట్యాప్ చేశారన్న కవిత

### అవమానించినందు వల్లే పార్టీకి దూరమయ్యానని వెల్లడి



**హైదరాబాద్, నవంబర్ 1 (ప్రభాత ఉదయం)**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తన భర్త ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని ఆమె ఆరోపించారు. సొంత బావ ఫోన్‌ను కూడా ట్యాప్ చేస్తారా అని ఆమె ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన వార్తలు వినగానే తనకు ఏదోలా అనిపించేదని ఆమె అన్నారు. 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా కరీంనగర్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్‌లో తాను ఎన్నో అవమానాలకు గురయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. అన్యాయం జరిగితే భరిస్తాను... కానీ అవమానాన్ని మాత్రం సహించబోనని అన్నారు. ఆత్మగౌరవం కోసమే తాను పార్టీతో విభేదించానని ఆమె పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చాలామంది అసంతృప్తితో ఉన్నారని కవిత అన్నారు. తాను పార్టీ నుంచి బయటకు వచ్చాక వారు తనకు టచ్‌లోకి వచ్చారని ఆమె వెల్లడించారు. 'జనం బాట'లో పాత బీఆర్ఎస్ కేడర్ తనతో మాట్లాడుతోందని చెప్పారు. తెలంగాణలో రాజకీయ శూన్యత ఉందని కవిత అభిప్రాయపడ్డారు.

## దేశానికి గౌరవం తెచ్చిన ఘనత నాది

### కిషన్ రెడ్డికి క్రికెట్ అంటే తెలుసా

### నిజాలు తెలుసుకోకుండా విమర్శలా: అజారుద్దీన్





**హైదరాబాద్, నవంబర్ 1 (ప్రభాత ఉదయం)**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి క్రికెట్ గురించి ఏం తెలుసని మంత్రి అజారుద్దీన్ ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బ్యాట్ పట్టుకోవడం కూడా రాదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తనను విమర్శించే వాళ్లకి సమాధానం చెప్పి తన స్థాయి తగ్గించుకోలేనని చెప్పుకొచ్చారు. తనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ క్రికెటర్, మంత్రి అజారుద్దీన్ స్పందించారు. శనివారం ఆయన తనను కలిసిన విలేకర్లతో మంత్రి మాట్లాడుతూ.. తనపై వచ్చిన ఆరోపణలపై కోర్టు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇది ఎవరైనా తెలుసుకోవాలన్నరు. విమర్శలు చేయడం కాదు..నిజాలు కూడా తెలుసుకోవాలన్నారు. దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన తాను దేశ ద్రోహినా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసమే బీజేపీ తనను రైట్ చేసిందని ఆరోపించారు. మంత్రిగా జూబ్లీహిల్స్‌లో

..మిగతా 2లో

# ప్రాజెక్ట్స్ నిర్మాణ పనులు సమయానికి పనులు పూర్తి చేయాలి







### చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

### అభివృద్ధి పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు..

### పనులు నాణ్యత లోపించకుండా అధికారులు నిత్యం పర్యవేక్షించాలి..

రాజేంద్రనగర్,నవంబర్01(ప్రభాత ఉదయం)ప్రాజెక్ట్స్ నిర్మాణ పనులు సమయానికి పనులు పూర్తి చేయాలని చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శాస్త్రిపురం ఆర్ఓబీ, బమ్రుక్ దౌలచెరువు,మైలార్ దేవుపల్లి,కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో అధికారుల బృందంతో కలిసి ఆయన పర్యటించారు.అనంతరం కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో అధికారులతో సమావేశం నిర్వహించి పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న ప్రాజెక్ట్స్ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో ఆరాతీసి వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న శాస్త్రిపురం ఆర్ఓబి,కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్,బొమ్ రుక్ దౌలచేరువు అభివృద్ధి ప్రాజెక్ట్స్ నిర్మాణ పనులను పరిశీలించామన్నారు.సాంకేతిక సమస్యలను అధిగమించి సాధ్యమైనంత త్వరలో నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.అభివృద్ధి పనుల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ పర్యటనలో రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి,చార్మినార్ జోన్ ప్రాజెక్ట్స్ ఎస్ఈ శ్రీనివాస్,ఎలక్ట్రికల్ ఈఈ సతీష్ రెడ్డి,రాజేంద్రనగర్ సర్కిల్ ఈఈ నరేందర్ గౌడ్,టౌన్ ప్లానింగ్,స్పోర్ట్స్,పారిశుద్ధ్య విభాగం అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కాశీబుగ్గలో పెను విషాదం

మొదటి పేజీ తరువాయి...

సహాయచర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. సుమారు 25 మంది గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులను వై.చిన్నమ్మ, ఆర్.విజయ, ఎం.నేలమ్మ, డి.రాజేశ్వరి, సీహెచ్ పశోధామిగా గుర్తించారు. మరికొందరి వివరాలు తెలియాల్సి ఉంది.శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. 'ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాల్కెన వారికి సత్వర చికిత్స అందించా లని అధికారులను ఆదేశించాను. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించా ల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరాను' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ (ట్వీట్టర్) వేదికగా స్పందించిన ఆయన శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన తనను బాగా కలచివేసింది.ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ తొక్కిసలాటలో గాయాల పాల్కెన వారికి సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయ తొక్కిలాట దుర్ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందచేయాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలగా అండగా ఉంటుందని హోం మంత్రి అనిత హామీ ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాల్కెన వారికి మేల్కెన సత్వర చికిత్స



అందించాలని అధికారులను ఆదేశించాననని అన్నారు. ఆలయ తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నాలుగేళ్ల క్రితం ఈ ఆలయ నిర్మాణాన్ని ధర్మకర్త హరిముకుంద్ పండా ప్రారంభించారు. 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. సుమారు రూ.20 కోట్లతో దీనిని నిర్మించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రతి శనివారం ఈ ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తారు.



# ఓటర్లను రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారు

మొదటి పేజీ తరువాయి...

సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలపై ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్ పలువురు పార్టీ నాయకులతో కలిసి ఈసీకి ఫిర్యాదు చేశారు. పథకాలు రద్దవుతాయని బెదిరించిన ముఖ్యమంత్రిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు రోజుల ముందు, అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడంపై కూడా బీజేపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల సమయంలో ఓ వర్గం ఓట్ల కోసం ఆయనకు మంత్రి పదవి ఇస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

బ్లాక్ మెయిల్ రాజకీయాలు: ఏలేటి మహేశ్వర్ రెడ్డి

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో, కాంగ్రెస్‌కు ఓటు వేయని వారికి ప్రభుత్వం నుంచి లభించే ప్రయోజనాలను ఆపేస్తామని ప్రజలను బెదిరించడాన్ని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తప్పుబట్టారు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ, రేవంత్ రెడ్డిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని తెలియజేశారు.

23 నెలల కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన 420 హామీలలో దేనిని కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుంటే రేషన్ కట్ అవుతుందని, పెన్షన్ రాదని చెప్పడం బ్లాక్‌మెయిల్ కిందకు వస్తుందని అన్నారు.

# దేశానికి గౌరవం తెచ్చినఘనత నాది

మొదటి పేజీ తరువాయి...

అడుగుపెట్టిన తనను ప్రజలు ఆదరించారని.. ఇందుకు ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. విమర్శించిన వాళ్ళకి సమాధానం చెప్పదల్చుకోలేదని మంత్రి అజారుద్దీన్ స్పష్టం చేశారు. కాగా.. అజారుద్దీన్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అజారుద్దీన్ దేశ ద్రోహానికి పాల్పడ్డారని, భారత్‌కు చెడ్డపేరు తెచ్చారని విమర్శించారు. ఆయనపై అనేక కేసులు ఉన్నాయని.. అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ మంత్రి పదవి ఇవ్వడం ప్రజాస్వామ్యానికి అవమాన కరమన్నారు. అజారుద్దీన్ దేశ గౌరవానికి భంగం కలిగించారంటూ కిషన్ రెడ్డి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి.

# కృత్రిమ మేథ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదు

### మానవమేధస్సుకు అది సరితగేది కానేకాదు

### విట్ స్నాతకోత్సవంలో విశ్రాంత జస్టిస్ ఎన్‌వి రమణ

హైదరాబాద్, నవంబర్ 1 (ప్రభాత ఉదయం)

కృత్రిమ మేథ వంటి సాంకేతికత అందుబాటులోకి వచ్చినా, మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాదని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అభిప్రాయపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న విద్వేషపూరిత ప్రచారంపై ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ విలువలను కాపాడే క్రమంలో న్యాయమూర్తులు ఒత్తిళ్లు, వేధింపులు ఎదుర్కొన్నారని... కొందరు బదిలీ అయ్యారని, సంబంధం లేకపోయినా రాజకీయ కుట్రలకు బలయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. బాధ్యతగా పని చేయటం కూడా కొన్నిసార్లు వ్యక్తిగతమైన బాధగా మిగిలిపోతుందన్నారు. రాజధాని అమరావతి కోసం పోరాటం చేసిన రైతులకు న్యాయం చేసే క్రమంలో న్యాయమూర్తులు కూడా ఇబ్బందులకు గురయ్యారని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అలాంటి క్లిష్ట సందర్భాల్లో న్యాయమూర్తులు, న్యాయవాదులు రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేశారని గుర్తు చేశారు. అమరావతిలోని విట్ యూనివర్సిటీ ఐదో స్నాతకోత్సవంలో పాల్గొన్న జస్టిస్ ఎన్వీ రమణ .. యూనివర్సిటీలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలు, పట్టాలు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్తిమ మేథ వంటి సాంకేతికత మనుషులకు ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాబోదని అభిప్రాయపడ్డారు. ఎంఐటీ తాజా అధ్యయనం ప్రకారం, జనరేటివ్ ఏఐను తమ వ్యాపారాల్లో ప్రవేశపెట్టిన సంస్థల్లో 95 శాతం విఫలమయ్యాయని.. 5 శాతం సంస్థలు మాత్రమే ఆదాయం పెంచుకున్నాయని తెలిపారు.

# అహానాపెళ్లంట తరహాలో రేవంత్ పాలన

### జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

### ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన నేతలు.. మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 1 (ప్రభాత ఉదయం)

అహానా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని.. కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు.. ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో పాటు పలువురు నేతలు శనివారం నాడు గులాబీ పార్టీలో చేరారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్. వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు. మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారని ÷ర్ అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి



మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి భార్యకి ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కేసీఆర్ అమలు చేశారని.. అలాగే కేసీఆర్ కిట్ ఇచ్చారని కొనియాడారు. తమ హయాంలో ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా అన్ని పథకాలు బంద్ అయ్యాయని ఆగ్రహించారు. ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారని.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ÷ర్ అయ్యారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన ఏ ఒక్క హామీనీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన 420 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ నెల 11న బైపోల్ ఎన్నిక వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు డ్రామా అంటున్నారని చెప్పారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా ప్రజలు తమతోనే ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని.. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు.

# అహనా పెళ్ళంట సీన్ బిఆర్ఎస్‌దే

హైదరాబాద్, నవంబర్ 1 (ప్రభాత ఉదయం)



అహనా పెళ్ళంట మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని కౌంటర్ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చారు.సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్‌లో ఐదేళ్ళు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు. ఈమేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బీఆర్ఎస్ సహకరించిందని ఆరోపించించారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బీజేపీకి కేసీఆర్ మద్దతు ఇచ్చారని అన్నారు. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ఇచ్చే రూ.5 వేలు తీసుకోండి.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి? అంటూ కేటీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసి ఓట్లు అడుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకుల్కెన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఫైర్ అయ్యారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గత ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందని.. ఆ రుణాన్ని బీజేపీ ఇప్పుడు తీర్చుకుంటుందని ఆరోపించారు. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలో బీజేపీ డమ్మీ క్యాండిడేట్ ను పెట్టిందని విమర్శించారు. యూసుఫ్ గూడలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ఆయన బీజేపీ, బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఫేక్ హామీలతో మోసం చేసిందని అన్నారు. ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. ఐదేండ్లు మీ మంత్రి వర్గంలో మహిళా మంత్రి ఎందుకు లేరో చెప్పాలని ప్రశ్నించారు. రెండు పార్టీల మధ్య ఉన్న లోపాయి కారి ఒప్పందంతోనే బీజేపీ డమ్మీ అభ్యర్థిని పెట్టిందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తే విమర్శిచడేంటని మండిపడ్డారు.

# హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు


విద్యార్థుల ను జరిగిన విషయంపై అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే విజయుడు


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి


జరిగిన విషయంపై విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న బిజెపి నాయకురాలు

### ఎవరు అధైర్య పడొద్దు:గద్వాల ఎమ్మెల్యే బండ్ల

### కల్తీ ఆహారం ప్రభుత్వ నిర్లక్ష్యమే: అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్1(ప్రభాత ఉదయం)అస్వస్థతకు గురై జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎర్రవల్లి మండలం ధర్మవరం బీసీ సంక్షేమ శాఖ హాస్టల్ విద్యార్థులను శనివారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ విఎం అబ్రహం, బీఆర్ఎస్ గద్వాల్ నియోజకవర్గ ఇంచార్జీ బాసు హన్మంతునాయుడు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, నాయకురాలు డికే స్నిగ్ధారెడ్డి, వివిధ పార్టీల నాయకులు పరామర్శించారు. ఎర్రవల్లి మండలం ధర్మవరం బీసీ ప్రభుత్వ హాస్టల్ లో దాదాపు 54 మందికి వాంతులు, కడుపునొప్పితో బాధపడుతూ శుక్రవారం రాత్రి ఆస్పత్రిలో చేరిన సంఘటన సందర్భంగా శనివారం గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలతో పాటు వివిధ పార్టీల నాయకులు ఆస్పత్రిలో విద్యార్థులను పరామర్శించి డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పూర్తిగా కోలుకున్న విద్యార్థులను శనివారం ఆసుపత్రి నుంచి డిస్చార్జ్ చేశారు.

**ఎవరు అధైర్య పడొద్దు: గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

ఎర్రవల్లి మండలం ధర్మవరం బీసీ సంక్షేమ ప్రభుత్వ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ కారణంగా సుమారు 54 మంది విద్యార్థులు అస్వస్థకు గురికావడం దురదృష్టకరం అని అన్నారు. విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి రావడంతో సకాలంలో విద్యార్థులను గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం, ఆసుపత్రిలో వైద్యులు విద్యార్థులకు మంచి చికిత్సలు అందించారని, డాక్టర్ సేవలను అభినందనీయమని అన్నారు. డాక్టర్లు కూడా మెరుగైన చికిత్సలు అందించారని, విద్యార్థుల తల్లిదండ్రులు ఏం భయపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ప్రభుత్వ హాస్టల్ లో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుండా జిల్లా ఉన్నతాధికారులు హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకువాలని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఇలాంటి ఘటనలు: అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు**

గురుకులాలు, ప్రభుత్వ హాస్టల్స్ ఫుడ్ పాయిజన్ జరిగి, విద్యార్థులు ఆస్పత్రి పాలు కావడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు ఆరోపించారు. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, ఆచరణ గడప కూడా దాటదు అనేందుకు గురుకులాల, ప్రభుత్వ హాస్టల్స్ లో దీన స్థితే నిదర్శనమని అన్నారు. ఆస్పత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ఫుడ్ పాయిజన్ కేసులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనం, నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని విమర్శించారు. కల్తీ ఆహారం తిని విద్యార్థులు కళ్లు తేలేస్తున్నా ప్రభుత్వం మాత్రం తనకు ఏం పట్టనట్లు కూర్చోవడం దారుణమని గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ బాసు హన్మంతునాయుడు అన్నారు.

**ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన డి.కె.స్నిగ్ధా రెడ్డి..**

ప్రభుత్వ ఆసుపత్రి లో విద్యార్థులను పరామర్శించిన జిల్లా యువ నాయకురాలు డి.కె. స్నిగ్ధ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ తో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.. నిర్లక్ష్యం వహించిన బాధ్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## రైల్వే అండర్ బ్రిడ్జీ గోడను ఢీకొన్న ప్రైవేట్ స్కూల్ బస్సు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 1(ప్రభాత ఉదయం) గద్వాల పట్టణ పరిధిలో వెంకంపేట గ్రామానికి వెళ్లే దారిలో గల రైల్వే అండర్ బ్రిడ్జి గోడను ప్రమాదవశాత్తు ఓ ప్రైవేటు స్కూల్ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటన శనివారం సాయంత్రం గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వెంకంపేట గ్రామానికి చెందిన విద్యార్థులు గద్వాలలోని విశిష్ట నోబుల్ ప్రైవేటు స్కూల్ స్కూల్ లో చదువుతున్నారు. రోజు మాదిరిగానే స్కూల్ బస్సులో తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో వెంకంపేట సమీపంలో గల రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డును క్రాస్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు స్కూల్ బస్సు అండర్ బ్రిడ్జీ గోడను ఢీకొట్టింది. ఈ ఘటనలో స్కూల్ బస్సులో ఉన్న విద్యార్థులకు స్వల్పగాయాలు కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. స్కూల్ బస్సు డ్రైవర్ చాకచక్యంతో పెను ప్రమాదం తప్పింది. రైల్వే అండర్ బ్రిడ్జిలో గల రోడ్డు పై వర్షపు నీరు నిలిచిపోవడంతో స్కూల్ బస్సు అదుపుతప్పి గోడను ఢీకొట్టినట్లు సమాచారం.

## కేటిదొడ్డి నూతన ఎస్ఐ శ్రీనివాస్‌గా బాధ్యతలు స్వీకరణ



గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 1(ప్రభాత ఉదయం) కేటిదొడ్డి పోలీసుస్టేషన్ నూతన సబ్ఇన్సపెక్టర్‌గా పి.శ్రీనివాసులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామ న్నారు. అసాంఘిక కార్యక్రమా లు, అక్రమ ఇసుక , రేషన్ బియ్యం రవాణ, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ బి.శ్రీనివాసులు పై పలు అవినీతి ఆరోపణలు వెలువడిన నేపథ్యంలో జిల్లా సాయుధ దళ కార్యాలయానికి అటాచ్ చేస్తూ జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు బుధవారం రోజు ఉత్తర్వులు జారీ చేసిన సంగతీ తెలిసిందే. ఆయన స్థానంలో మహబూబ్ నగర్ ఎస్ బీలో పని చేస్తున్న ఎస్ఐ పి.శ్రీనివాసులు ను కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వచ్చారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ

# స్పెషల్ లోకదాలత్‌ను సద్వినియోగం చేసుకొండి

### రాజీ పడ తగ్గ క్రిమినల్ కేసులను ఎక్కువ మొత్తంలో పరిష్కరించుకోవాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ


జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01(ప్రభాత ఉదయం): జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ, జనగాం జిల్లా పోలీస్ వారితో 15 నవంబర్ 2025న జరుగు స్పెషల్ లోకదాలత్ ను ఉద్దేశిస్తూ శనివారం సమావేశము ఏర్పాటు చేసారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖకు ఈనెలలో జరుగు స్పెషల్ లోక్ అదాలత్ లో రాజీ పడ తగ్గ క్రిమినల్ కేసులను ఎక్కువ మొత్తంలో పరిష్కరించుకోవాలని సూచించారు. దానికి తగ్గ కృషి ఎలా చెయ్యాలో తెలియజేశారు. అలాగే క్రిమినల్ కేసులలో ఉన్న ఇరుపక్షాలకు అర్థమయ్యేటట్లు చెప్పి రాజీ అయ్యేటట్లు చూడాలన్నారు.. ఈ స్పెషల్ లోకదాలతో క్రిమినల్, సివిల్, ఎన్ఐ యాక్ట్, మ్యాట్రిమోనియం కేసెస్ మొదలగు ఇతర కేసులు సెటిల్ చేసుకోవటం జరుగుతుందని తెలియజేశారు .ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ తో పాటు సీనియర్ సివిల్ జడ్జ్ ఈ.సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.శశి, అడిషనల్ జూనియర్ జడ్జ్ కె.సందీప, డిసిపి బి.రాజా మహేంద్ర నాయక్ , ఏఎస్పి పండరి చేతన్ నితిన్, ఏసిపి ఏ.నర్సయ్య , ఏసీపీ ఆర్.బీమా శర్మ, జిల్లా లోని పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.


వరి పంటను పరిశీలస్తున్న జిల్లా కలెక్టర్

# రైతులు అధైర్య పడొద్దు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01(ప్రభాత ఉదయం): జిల్లా లోని లింగాల ఘనపూర్ మండలం, వనపర్తి గ్రామం లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలని శనివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. దెబ్బ తిన్న పత్తి, మిర్చి, వరి పంటలకు సంబందించిన పూర్తి వివరాలను రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పంట నష్ట నమోదు ను త్వరగా చేయాలనీ వ్యవసాయ శాఖ అధికారులని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, రైతులు పాల్గొన్నారు.



### నెహ్రూపై, ప్రధాని నరేంద్ర మోడీ చేసిన

# అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

### కొమురవెల్లి మండలం

### కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01(ప్రభాత ఉదయం): మాజీ ప్రధాని నెహ్రూ పై, ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని కొమురవెల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ శనివారం డిమాండ్ చేసారు.. స్వాతంత్ర్య ఉద్యమం గురించి తెలవని ప్రధాని నరేంద్ర మోడీ, నెహ్రూ ని అవమానించే విధంగా మాట్లాడుతూ పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి మాట్లాడుతున్నారన్నారు. ఆనాడు హైదరాబాద్ నిజాం నవాబు ముస్లిం, ప్రజలు హిందువులు, రాజును కోరుకున్నారు పాకిస్తాన్ లో కలవాలి అని, ప్రజలు భారత దేశంలో విలీనం కావాలని కోరుకున్నారు. జిమ్ము కాశ్మీర్ ప్రాంతంలో ఆనాటి రాజు హరిసింగ్ హిందువు, ప్రజలు ముస్లింలు, ప్రజలు పాకిస్తాన్ లో కావాలంటే రాజు భారతదేశంలో విలీనం కావాలనుకున్నారు...ఇది చరిత్ర అన్నారు. నెహ్రూ ఆలోచన మేరకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ రెండు అంశాలు పరిశీలించారు. ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో లేని చరిత్ర, ఎన్నడూ కూడా భారత రాజ్యాంగంలో భారతదేశ నిర్మాణానికి ఉపయోగపడని మీరు, నెహ్రూ ని విమర్శించే దాకా దిగజారారన్నారు. అహింస పద్ధతిలో స్వాతంత్రం సాధించిన గాంధీజీ పట్ల, ఉక్కు మహిళ అయిన ఇందిరాగాంధీ పట్ల, ద్వేష భావం పెంచుకొని మాట్లాడుతున్నారన్నారు. ఈ విధంగా అవమానపరిచే విధంగా మాట్లాడితే భారతదేశ ప్రజలు ఊరుకోరు చరిత్ర క్షమించదు, చరిత్రలో హీనులుగా మారకుండా ఉండాలంటే ఇలాంటి వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని మహాదేవుని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## రేపు శివరాంపల్లిలో విద్యుత్ కార్యాలయంలో వినియోగదారుల పరిష్కార వేదిక..

రాజేంద్రనగర్,నవంబర్ 01(ప్రభాత ఉదయం)విద్యుత్ వినియోగదారుల దినోత్సవ వేడుకలు నవంబర్ 3న శివరాంపల్లిలోని విద్యుత్ డిఈ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు గగన్ పహాడ్ విద్యుత్ సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు.ఈ విద్యుత్ వినియోగదారుల దినోత్సవ వేడుకల్లో వినియోగదారుల ఫిర్యాదులు తీసుకుంటామని చెప్పారు.పరిష్కార వేదికలో బిల్లింగ్ లోపాలు, తక్కువ వోల్టేజ్ సమస్య,ఇతర సమస్యలు పరిష్కరించుకోవచ్చని చెప్పారు.ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని అధికారులకు నేరుగా తమ సమస్యలను విన్నవించుకోవచ్చని తెలిపారు.



## ఇసుక ట్రాక్టర్‌లు పట్టివేత

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 1(ప్రభాత ఉదయం) కేటిదొడ్డి:కర్నాటక రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను కేటిదొడ్డి పోలీసులు పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. కేటిదొడ్డి ఎస్ఐ పి.శ్రీనివాసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా ఆత్కూర్ నుంచి కేటిదొడ్డి మండలం పాతపాలెం గ్రామానికి ట్రాక్టర్ ల ద్వారా ఇసుక తరలిస్తున్న సమయంలో కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ కు చెందిన బ్లూకోల్ట్ పోలీస్ లు ట్రాక్టర్ లను ఆపి తనిఖీలు చేశారు. ఇసుక తరలించడానికి ఎలాంటి అనుమతులు లేకపోవడంతో పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు కేటిదొడ్డి ఎస్ఐ పి.శ్రీనివాసులు తెలిపారు.

## గురుకుల ఘటన ఫిర్యాదుపై తక్షణ చర్యలు: కలెక్టర్ సంతోష్



గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 1(ప్రభాత ఉదయం) గద్వాల గురుకుల ఘటనపై ఫిర్యాదు అందిన వెంటనే దర్యాప్తు ఆదేశించి,సంబందిత ఉపాధ్యాయుడికి వివరణ కోరుతూ మెమో జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు.గద్వాల మండలంలోని వీరాపురం సమీపంలోని సామాజిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 7వ తరగతి విద్యార్థి థామస్‌పై ఉపాధ్యాయుడు శారీరకంగా దాడి చేసిన సంఘటనపై జిల్లా పరిపాలన తీవ్రంగా స్పందించిందని తెలిపారు.ఈ ఘటనకు సంబంధించిన ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత శాఖాధికారులకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ప్రాథమిక నివేదిక ఆధారంగా సంబంధిత ఉపాధ్యాయుడి నుండి వివరణ కోరుతూ మెమో జారీ చేసినట్లు తెలిపారు.ప్రభుత్వం విద్యార్థుల భద్రత, సంక్షేమం అత్యంత ప్రాధాన్యతతో చూడబడుతుందని తెలిపారు.దర్యాప్తు నివేదిక ఆధారంగా సంబంధిత ఉపాధ్యాయుడిపై కఠినమైన శాఖా చర్యలు తీసుకుంటామని తెలిపారు.విద్యార్థులపై ఏవైనా అన్యాయాలు జరగకుండా పాఠశాల ప్రిన్సిపల్స్ , వార్డెన్లు కఠినంగా పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక



## రాష్ట్ర ఉద్యాన ప్రణాళిక-2035 ప్రణాళికను గవర్నర్ విష్ణుదేవ్ వర్మకు అందజేసిన ఉపకులపతి డాక్టర్ రాజిరెడ్డి

రాజేంద్రనగర్,నవంబర్01(ప్రభాత ఉదయం)శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం రూపొందించిన తెలంగాణ రాష్ట్ర ఉద్యాన ప్రణాళిక-2035గవర్నర్ విష్ణుదేవ్ వర్మకు ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అందజేశారు.శనివారం గవర్నర్ కార్యాలయంలో ఉద్యానవర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి గవర్నర్ ను కలిసి ఇటీవల నిర్వహించిన నాలుగవ వర్సిటీ స్నాతకోత్సవం ఆల్బమ్ ను ఆయనకు బహుకరించారు.అదే సమయంలో ఇటీవల వర్సిటీ రూపొందించిన రాష్ట్ర ఉద్యాన ప్రణాళిక-2035ను సైతం గవర్నర్ ప్రజెంట్ చేసి వివరించారు.రాష్ట్ర ఉద్యాన ప్రణాళికలో రాష్ట్ర వినియోగదారుల అవసరాలు,అలాగే రైతుల ఆదాయాలు పెంచే విధంగా సాంకేతికతతో కూడిన మేలిమి విషయాలు ఉన్నాయని వైస్ ఛాన్సలర్ పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రధానంగా సాగుతున్న కూరగాయలు,పండ్లు, పూలు,సుగంధ,ఔషధ్రవ్యాల అవసరాలు,పంటల సాగు విస్తరణ,రైతుల ఆదాయాలపై ప్రధానంగా ఈ ప్రణాళిక ఉందని తెలిపారు.కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డితో పాటు వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ ఏ.భగవాన్ ఉన్నారు.

## జలమండలి పనిచేసిన ఎస్ జి ఏ సుజాత పదవీ విరమణ

### సుజాతకు ఘనంగా వీడ్కోలు



పదవి విరమణ చేసిన సుజాతను పుష్పగుచ్ఛం అందజేసి సన్మానిస్తున్న సిజిఎం కిరణ్ కుమార్



పదవి విరమణ చేసిన సుజాతను సన్మానిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది

ఖైరతాబాద్, నవంబర్ 1(ప్రభాత ఉదయం) జలమండలి రెవెన్యూ విభాగం లో సీనియర్ గ్రేడ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఎస్ సుజాత పదవి విరమణ చేశారు. శనివారం పదవి విరమణ చేసిన సుజాత ను జలమండలి రెవెన్యూ విభాగం సిజిఎం ఎస్ కిరణ్ కుమార్ అధికారులు సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా జలమండలి రెవెన్యూ విభాగం సిజిఎం కిరణ్ కుమార్ మాట్లాడుతూ... సుజాత శేష జీవితం ఆరోగ్యం, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో డీజీఎం ప్రభు కిరణ్, ఉత్తం సింగ్, మేనేజర్లు సాయికిరణ్, సంపత్, రెవెన్యూ సిబ్బంది వర్మ, రాజేష్, శ్రీనివాస , సుధాకర్, భవాని,తదితరులు పాల్గొన్నారు.



## హైడ్రా కూల్చి వేతలు చేపట్టిన ఆగని కబ్జాలు.

### పరికి చెరువు పరిరక్షణ కమిటీ.

కూకట్ పల్లి, నవంబర్ 1 (ప్రభాత ఉదయం) హైడ్రాధికారులు ఓ పక్క కూల్చివేతలు చేపడుతున్నప్పటికీ కబ్జాదారులు కబ్జాలు చేయకుండా ఆగడం లేదు. కుత్బుల్లాపూర్ మండలంలోని జగద్గిరిగుట్ట, ఎల్లమ్మ బండ, కూకట్ పల్లి, ఆల్విన్ కాలనీ లో విస్తరించి ఉన్న పరికించి చెరువు ను రక్షించాలని కోరుతూ గత కొద్ది సంవత్సరాలనుండి నుండి చెరువు పరిరక్షణ కమిటీ పేరుతో ఉద్యమిస్తుంటే హైడ్రా లో వినతిపత్రం సమర్పించటం వల్ల గత ఫిబ్రవరి నెలలో హైడ్రా వచ్చి అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేశారు. కానీ మళ్ళీ కూల్చిన చోట నిర్మాణాలు జరగడమే కాకుండా మరింత విస్తరించాయని ఇలాగే కొనసాగితే పరికి చెరువు ఆనవాళ్ళు లేకుండా పోయే ప్రమాదం ఉంది కాబట్టి హైడ్రా మరోసారి దృష్టి పెట్టి అక్రమంగా ఏర్పడ్డ నిర్మాణాలను కూల్చివేసి ఉన్న పరికి చెరువునైన కాపాడాలని శనివారం జగద్గిరిగుట్ట లో పరికి చెరువు పరిరక్షణ కమిటీ సభ్యులు సమావేశామై ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైడ్రా ఇతర చెరువులను అభివృద్ధి చేసినట్టు పరికి చెరువు ను అభివృద్ధి చెయ్యాలి. సరిహద్దులను నిర్ణయించి హద్దులను ఏర్పాటు చెయ్యాలి. అక్రమంగా కబ్జా చేస్తూ స్థలాన్ని అమ్ముతున్న కబ్జాదారుడి పై పిడి యాక్ట్ అమలు చెయ్యాలి. ఈ విషయం పై స్పందన రాకపోతే మరోసారి హైడ్రా కు వినతిపత్రం ఇవ్వడమే కాకుండా ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపట్టుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరికి చెరువు పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఉమా మహేష్, సభ్యులు సాయి పంతులు, పవన్, ప్రవీణ్, బాబు, సహదేవ్ రెడ్డి లు పాల్గొన్నారు.

## తాకట్టు పెట్టిన బంగారం రోల్డ్ గోల్డ్‌దని బావించి పోలీసులను ఆశ్రయించిన దుకాణదారుడు

రాజేంద్రనగర్, నవంబరు 1 (ప్రభాత ఉదయం): బంగారం దుకాణానికి వచ్చిన ముగ్గురు మహిళలు మూడు తులాల బంగారాన్ని తాకట్టు పెట్టి 1.70లక్షల నగదు ను తీసుకున్నారు. వారు వెళ్లి పోయాక దుకాణ యజమాణి అది రోల్డ్ గోల్డ్ అని బావించాడు. రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. పోలీసులు విచారణ చేయగా అది రోల్డ్ గోల్డ్ కాదని, అసలు బంగారం అని తేలింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. .. బుద్వేల్ సాయి క్రిష్ణకాలనీలో ఒగ్గడ్ రామ్ అనే వ్యక్తి శ్రీ గణేశ్ పాన్ బ్రోకర్స్, మనీ లెండర్స్ పేరుతో బంగారం దుకాణం నిర్వహిస్తున్నాడు. అతని వద్దకు శనివారం




సాయి కృష్ణ కాలనీ లో గల శ్రీ గణేష్ పాన్ బ్రోకర్స్ బంగారం దుకాణం

ముగ్గురు మహిళలు వచ్చి మూడు తులాల బంగారం తాకట్టు పెట్టారు. అందుకు రూ.1.70 లక్షల నగదు కావాలని కోరగా రూ.1.40నగదు, రూ.30వేలు ఆన్ లైన్ ట్రాన్స్ ఫర్ చేశాడు. ఆ తర్వాత బంగారం పాతగా ఉ ఒడటంతో అది రోల్డ్ గోల్డ్ అనుకున్నాడు. రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయం మీడియా కు తెలియడం తో సోషల్ మీడియా లో చక్కర్లు కొట్టింది. రంగప్రవేశం చేసిన రాజేంద్రనగర్ పోలీసులు విచారణ చేయగా అది రోల్ గోల్డ్ కాదని, అసలు బంగారం అని తేలింది. విస్తుపోయిన పోలీసులు ఒగ్గడ్ రామ్ కు బంగారం తాకట్టు పెటుకోవడానికి అనుమతులు ఉ న్నాయా.. అనే కోణంలో విచారిస్తున్నారు. కేసును ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో రెడ్డి పర్యవేక్షణలో ఎస్ ఐ రాఘవేందర్ దర్యాప్తు చేస్తున్నారు.



పాఠశాల విద్యార్థుల మధ్యలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

## ఘనంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదిన వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) నవంబర్ 01 ( ప్రభాత ఉదయం ) :- మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తనయుడు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదిన వేడుకలను సుభాష్ నగర్ లో నిర్వహించారు. అమ్మవారి టెంపుల్ దగ్గర పాఠశాల విద్యార్థిని విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బాణాసంచా కాల్చారు. సీనియర్ నాయకులు మాట్లాడుతూ ముందు ముందు ఎన్నో ఉన్నత పదవులు పొందాలని భగవంతుని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చంద్రశేఖర్, కృష్ణ గౌడ్, సి ఎల్ యాదగిరి, మూడు డివిజన్ల అధ్యక్షులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, ఉదయ్ భాస్కర్, శివ కుమార్, సూర్య కిరణ్, వెంకట్రావు, శివ నాగేశ్వరరావు, శేఖర్ నాగేశ్వరరావు, దశరథ యాదవ్, నరేష్, మధు గౌడ్, శివ శంకర్, వెంకట్, సాయిరాం గౌడ్, బిజినెస్ మేరీ, పద్మ, లక్ష్మి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న ఇంట్లోకి దొంగచాటుగా ప్రవేశించిన ఐదుగురు మహిళలు




శ్రీ మన్నారాయణ

బుద్వేల్, నవంబరు 1 (ప్రభాత ఉదయం) : హైదర్ గూడ న్యూ ఫ్రెండ్స్ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఓ భవనంలోకి శనివారం తెల్లవారు జామున ఐదుగురు మహిళలు చొరబడటం చర్చనీయాంశమైంది. నెల రోజుల క్రితం ఇదే ఇంట్లో నుంచి కరెంటు వైర్లు, కేబుల్ వైర్లు చోరీకి గురి కావడంతో శనివారం కూడా కేబుల్, విద్యుత్ వైర్ల దొంగతనానికి వచ్చి ఉ ఒటారని గృహ యజమాని శ్రీమన్నారాయణ బావిస్తున్నారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. న్యూ ఫ్రెండ్స్ కాలనీలో శ్రీ మన్నారాయణ అనే వ్యక్తి ఇంటి నిర్మాణం చేస్తున్నాడు. అతని ఇంట్లోకి శనివారం ఉదయం ఆటోలో వచ్చిన ఐదుగురు మహిళలు గేటు తీసుకుని లోపలికి ప్రవేశించారు. ఇంట్లో ఏమి దొరకకపోవడంతో పక్కింటిలోకి వెళ్లి అక్కడి నుంచి వెళ్లిపోయారు. నెల రోజుల క్రితం శ్రీమన్నారాయణ ఇంటి నిర్మాణం జరుగుతున్న ప్రాంతం నుంచి రూ. 4లక్షల విలువ చేసే కరెం టు. కేబుల్ వైర్లు చోరీకి గురైనట్లు చెబుతున్నారు. శనివారం కూడా కేబుల్, విద్యుత్ వైర్లు లభిసా బియని వచ్చి ఉంటారని ఆయన అనుమానిస్తున్నారు. ఈ విషయమై రాజేంద్రనగర్ పోలీసులకు ఎలాంటి సమాచారం లేదు.



## చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు

### రూ.1.20లక్షల నగదు స్వాధీనం

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్1(ప్రభాత ఉదయం)చైన్ స్నాచింగ్ పాల్పడుతున్న ఇద్దరు నిందితులను గద్వాల టౌన్ పోలీసులు పట్టుకుని రిమాండ్ కు తరలించారు. వారి నుంచి రూ.1.20లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. శనివారం గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గద్వాల్ టౌన్ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ వివరాలు వెల్లడించారు.గత సంవత్సరం నవంబర్ 9వ తేదీన గద్వాల పట్టణం పాత హౌ సింగ్ బోర్డు కాలనీకి చెందిన ఓ మహిళ నడుచుకుంటు వెళ్తున్న సమయంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మహిళ మెడలోని మూడు తులాల బంగారు పుస్తెల గొలుసును తెంచుకుని బైకుపై పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు గద్వాల టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇదే క్రమంలో అక్టోబర్ 31 ఇద్దరు నిందితులు కలిసి శుక్రవారం చైన్ స్నాచింగ్ చేసేందుకు గద్వాలకు రాగ సీసిటివి పుటేజ్ ఆధారంగా నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. సాంకేతిక నైపుణ్యంతో కర్నూల్ జిల్లాకు చెందిన దూదేకులషాహిద్ వల్లి, పింజరి దస్తగిరిలుగా గుర్తించారు. నిందితులిద్దరు ఆన్ లైన్ గేమ్స్, బెట్టింగ్ కు అలవాటు పడి అప్పుల పాలు కావడంతో డబ్బులు సంపాదించేందుకు యూట్యూబ్ సహాయంతో చైన్ స్నాచింగ్ కు పాల్పడేవారని విచారణలో తేలింది. ఇలా దొంగిలించిన బంగారు ఆభరణాలు విక్రయించిన డబ్బులతో జల్సాలు పాల్పడేవారు. నిందితులిద్దరిపై నార్సింగ్, నంద్యాలటౌన్, ఆత్మకూరు, వెల్దుర్తి, శాంతినగర్ తో పాటు గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ లో చైన్ స్నాచింగ్ కేసులు నమోదైనట్లు ఎస్ఐ వెల్లడించారు. ఇద్దరు నిందితులను గద్వాల కోర్టు న్యాయమూర్తి హాజరుపరిచి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.



## రైతు సంఘం నాయకుడు గోపాల్ రావు మృతికి ఘనంగా నివాళులు అర్పించిన సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 1(ప్రభాత ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చాగదోన కె గోపాల్ రావు అకాల మృతికి శనివారం జిల్లా కేంద్రంలో సీపీఐ పార్టీ నాయకులు, ప్రజాఫ్రంట్,ప్రజాసంఘాల నాయకులు ఘనంగా గోపాలరావు భౌ తికాయానికి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన చేసిన కృషిని పోరాటాలను గుర్తు చేసుకొని కొనియాడారు ఈసందర్భంగా ఆయన భౌతి కాయనికి సీపీఐ పార్టీ ఎర్ర జెండా కప్పి మౌనం పాటించడం జరిగింది ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు, ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కోశాధికారి శంకర్ ప్రభాకర్, %ఎతీం% వినోద్, సీపీఐ మండల కార్యదర్శి కాశీం, ఆసిఫ్, ప్రవీణ్,వాల్మీకి, స్వామి దాస్,నారాయణ, ప్రతాప్,రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ముస్లిం స్మశాన వాటికలో వీధి దీపాల కోసం విద్యుత్ స్తంభాల ఏర్పాటు

### ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి, నవంబర్ 1 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ముస్లిం స్మశాన వాటికలో వీధి దీపాల కోసం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇరవై సిమెంట్ స్తంభాలు అమర్చే పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల భద్రత, సౌకర్యం కోసం డివిజన్ పరిధిలో ఉన్న డార్క్ స్పాట్లను గుర్తించి వీధిలైట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముస్లిం గ్రేవ్ యార్డ్ లో మొత్తం ఇరవై స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో వాటికి లైట్స్ ను అమర్చి గ్రేవ్ యార్డ్ లో వెలుగులు విరజిమ్మేల చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వీధిలైట్లు ఏర్పాటుతో చీకటి ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలు కూడా జరగకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో గ్రేవియార్డ్ జనరల్ సెక్రటరీ షౌకత్ అలీ మున్నా, చిన్న ఖాజా, ఖాజా మియా, షేక్ గౌస్, ఫిరోజ్, మహమ్మద్ గౌస్, ఖలీమ్, మహేష్, రాజు గౌడ్, గ్రేవీ యార్డ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




పౌర హక్కుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బిక్కునాథ్...

## అన్నోజిగూడలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం వేడుకలు

### కుల వివక్షత చూపితే చట్ట పరమైన చర్యలు తప్పవు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( పోచారం మున్సిపాలిటీ) నవంబర్ 01 (ప్రభాత ఉదయం): పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజీ గూడ ఎస్టీ కమిటీ హాల్లో పౌర హక్కుల దినోత్సవం అవగాహన సదస్సు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మెంబర్ తాల్కరాముల ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ ఎస్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు తమిళనాడు రాష్ట్ర ఇంచార్జ్ బిక్కునాథ్ నాయక్ హాజరై సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్ తెగల పట్ల వివక్షత చూపించిన వారికి ఆరు మాసాల కారాగార శిక్ష తో పాటు 500 రూపాయలు జరిమానా విధిస్తారన్నారు. అంటరానితనాన్ని పారదో ళాలని ఇలాంటి అవగాహన సదస్సుల ద్వారా ప్రతి ఒక్కరికి ఈ మెసేజ్ అందే విధంగా ప్రతి ఒక్కరు తమ వంతు ప్రయత్నం చేయాలని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్స్ ద్వారా ఎస్సీ ఎస్టీలకు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను సాధించుకోవాలని సూచించారు. మన పిల్లలను మంచి చదువులు చదివించి ఉన్నత స్థానంలో ఉండేలాగా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉ ఒదన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ డి.కావ్య పోచారం జిపిఓ సత్యనారాయణ పోచారం బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు సురేష్ నాయక్, డి తావు నాయక్ మున్సిపల్ సూపర్వైజర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608